## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నాయకులు

మర్రిగూడ,జూన్ 24 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు యంజాల యాదగిరి సహా పలువురు బీఆర్ఎస్ యూత్ నాయకులు సోమవారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించిట్లుగా నాయకులు తెలిపారు.


కేసీఆర్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు యంజాల యాదగిరి

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్

వేములపల్లి, జూన్ 24: ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి కేంద్రం-2 భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీలు చైతన్య, పల్లా వీరయ్య, మాతంగి చంటి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, నాయకులు మాలి కాంతారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను, గంజి శ్రీనివాస్, పుట్టల వెంకటయ్య, దైద గిరి, హాజీ, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## నందికొండలో అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

నందికొండ, జూన్ 23 : నందికొండలో శనివారం రాత్రి అదృశ్యమైన ఇద్దరు వ్యక్తుల్లో ఓ వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ బీసన్న తెలిపిన వివరాల ప్రకారం నందికొండ హిల్‌కాలనీలోని మెయిన్ బజార్‌లో పర్వతనేని నాగేశ్వర్ రావు ( అలియాస్ పెద్దబాబు) తన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపడుతూనే కాంప్లెక్స్‌ను ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలకు లీజ్‌కు ఇచ్చాడు. ఈ నెలలో పాఠశాలలను ప్రారంభించిగా, కొన్ని పనులు అసంపూర్తిగా ఉండడంతో పనులను రాత్రి,పగలు చేపడుతున్నారు. ఈ కాంప్లెక్స్‌లో శనివారం రాత్రి హిల్‌కాలనీకి చెందిన రెహ్మాన్ ఎల్కక్ట్రీషన్ పని చేయగా, పెయింటర్ శివారెడ్డి పనులు చేశారు. అయితే రెహ్మాన్ అదే రోజు రాత్రి యజమాని పెద్దబాబుకు ఫోన్ చేసి పెయిటింగ్ పనులు చేస్తున్న శివారెడ్డి తనతో గొడవ పడుతున్నాడని ఫోన్ చేసి తెలిపాడు. ఉదయం పాఠశాల కాంప్లెక్స్‌లో రక్తపు మరకలు పడి ఉండడం శివారెడ్డి, రెహ్మాన్ కనిపించకపోవడంతో పెద్దబాబు సమాచారం అందించారు. శనివారం రాత్రి జరిగిన ఘర్షణలో ఒకరినొక్కరు గాయపరిచుకున్నట్లు నిర్ధారణకు వచ్చి డాగ్ స్క్వాడ్‌లతో విచారణ చేపట్టామన్నారు. సోమవారం ఉదయం పాఠశాల ఆవరణలో దుర్వాసన రావడం, వీధి కుక్కలు ఆవరణలో తవ్వుతుండగా స్థానికులు సమాచారం అందిం చారన్నారు. పాఠశాల ఆవరణలో తొవ్వగా రెహ్మాన్ (35) మృతదేహం బయట పడిందని, మృతదేహాన్ని స్థానిక కమలా నెహ్రూ ఏరియా దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పరారీలో ఉన్న శివారెడ్డి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.


రెహ్మాన్ (ఫైల్)

### మృతుడి బంధువుల ఆందోళన

పాఠశాల ఆవరణలోనే రెహ్మాన్ మృతదేహాన్ని డాగ్‌స్క్వాడ్స్ గుర్తించినా పోలీసులు పాఠశాల యాజమాన్యంతో కుమ్మకై రెహ్మాన్ మృతి విషయాన్ని దాచేందుకు యత్నిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని మృతుడి బంధువులు ఆక్స్‌పర్డ్ పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. వసతులు లేని కాంప్లెక్స్‌లో పాఠశాలకు ఎలా అనుమతులు ఎట్లా ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రెహ్మాన్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# ప్రజల కోసం పని చేయండి..సమస్యలకు భయపడొద్దు

- ప్రతి గ్రామ పంచాయతీ ఓ మినీ కలెక్టరేట్ కావాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి
- అన్ని మండలకేంద్రాల్లో ప్రజావాణి ప్రారంభం



మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నాంపల్లి /మాల్, జూన్ 24 : అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని వారి సమస్యలను చూసి భయపడొద్దని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. నాంపల్లి, చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కారించాలన్న ఉద్దేశంతోనే మండల స్థాయిలో ప్రజావాణి చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులు ప్రజల సమస్యల పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాంపల్లిలో చండూర్ ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ మేరీ స్వర్ణ కుమారి, తాసీల్దార్ దేవ్‌సింగ్ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు చింతపల్లిలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీడీఓ సుజాత, ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, తాసీల్దార్ విజయ్‌కుమార్,పీడబ్ల్యూడీ సక్కుబాయి పాల్గొన్నారు.

- మర్రిగూడ :మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జీసీ మునయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఏడీఏ ఎల్లయ్య, తాసీల్దార్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి, జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలోఎంపీడీఓ కె.పూజ, తాసీల్దార్ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ పూర్ణ చందర్

కట్టంగూర్/ నార్కట్‌పల్లి/ చిట్యాల : ప్రజావాణిని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సూచించారు. కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల ప్రజావాణిల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అధికారులు అందరూ హాజరు అయింది లేనిది తెలుసుకోవడానికి శాఖల వారీగా హాజరు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ దరఖాస్తులపై అలసత్వం వహించవద్దని ప్రతి దరఖాస్తుకు రశీదు ఇవ్వాలని తెలిపారు. చిట్యాలలో మొత్తం 61 దరఖాస్తులు రాగా ఆన్‌లైన్‌లో నమోదు చేశామని ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఎంపీఓ సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు. నార్కట్‌పల్లిలో 36 దరఖాస్తులు వచ్చాయని 15 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కట్టంగూర్‌లో మొత్తం 9 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, మండల ప్రత్యేకాధికారి విజయేందర్‌రెడ్డి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్ పాల్గొన్నారు.

- కేతేపల్లి : వివిధ గ్రామాల నుంచి 27 మంది దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీఓ రవి, మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరా వు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ పెరుమా ళ్ల శేఖర్, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో 429 దరఖాస్తులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 429 ఫిర్యాదులను ప్రజలు అధికారులకు అందజేశారు. మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను గ్రామాల స్థాయిలోనే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. మిర్యాలగూడ మండల పరిధిలో 56, పట్టణ పరిధిలో 22, దామరచర్లలో 51, అడవిదేవులపల్లిలో 232, వేములపల్లిలో 23, మాడ్గులపల్లి 45 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ఎంపీడీఓలు శేషగిరిశర్మ, తిరుమల స్వామి, శ్రీనివాసమూర్తి, శారదాదేవి, కరుణాకర్‌రావు, ఎంపీపీలు నూకల సరళాహన్మంత రెడ్డి, పోకల శ్రీవిద్య, పుట్టల సునీత, బాలాజీ నాయక్, తాసీల్దార్లు జవహర్‌లాల్, హరిబాబు అధికారులు ఉన్నారు.

### దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ): దేవరకొండ మున్సిపాలిటలో నిర్వహించిన ప్రజావాణి 14 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. చందంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి 289 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసీల్దార్ గోవర్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

- దేవరకొండరూరల్ : మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 72దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండలపరిషత్-51, రెవెన్యూ-18, విద్యుత్-01, వ్యవసాయశాఖ-01,విద్యాశాఖ-01 మొత్తం 72దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ సంతోష్‌కిరణ్ పాల్గొన్నారు.
- కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు పాల్గొని ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 51 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.ద్వారక, ఎంపీడీఓ రాంరెడ్డి, తాసీల్దార్ అనురాధ అధికారులు పాల్గొన్నారు.
- నేరేడుగొమ్ము : మండల ప్రజావాణిలో 150 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సరోజ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాలునాయక్, ఎంపీపీ వాంకుణావత్ బిక్కునాయక్ తాసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 16 నెలలుగా ఓపెన్ చేయని పింఛన్ వెబ్‌సైట్

- ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు ఆగ్రహం
- రోల్ బ్యాక్ పింఛన్లు మంజూరు చేయాలని ఆదేశం

త్రిపురారం, జూన్ 24 : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 16 నెలలుగా పింఛన్ వెబ్ సైట్ ఓపెన్ చేయడం లేదని పలుమార్లు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు పింఛన్ అర్హతదారులు జడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన స్పందించి 16 నెలలుగా పింఛన్ సైట్ ఓపెన్ చేయకపోవడం ఏమిటని, కనీసం రోల్ బ్యాక్ పింఛన్లు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉద్యోగాలు చేస్తున్నారా అంటూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని రాకపోతే ఇంటి దగ్గర ఉండాలని, మళ్లీ ప్రజావాణిలోపు సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


నకిరేకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో అర్జీదారు నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

## పారదర్శకమైన పాలన అందిద్దాం

- ప్రజావాణిలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జూన్ 24 : ప్రజలు ఐదేండ్లు ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పించారని, పారదర్శకమైన పాలన వారికి అందిద్దామని ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి ప్రజావాణిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్జీదారులకు ఇబ్బందులు కలిగించొద్దని, దరఖాస్తును స్వీకరించిన వెంటనే ఆన్‌లైన్ రశీదు ఇచ్చి పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి గంగాధర్‌రావు, ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, తాసీల్దార్ ఎస్కే జమీరొద్దీన్, ఎంఈఓ మేక నాగయ్య పాల్గొన్నారు.

### దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ/ వేములపల్లి : ప్రజావాణి దరఖాస్తులను అధికారులు పరిశీలించి సత్వరమే వాటి పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ, వేములపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గుడిపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

పెద్దఅడిశర్లపల్లి : కొత్తగా ఏర్పాటు చేసిన గుడిపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గుడిపల్లి వాసులు సోమవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. గుడిపల్లిని మండలంగా ప్రకటించిన తర్వాత కేవలం తాసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారే తప్ప మిగిలిన ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, వ్యవసాయం, ఐకేపీ లాంటి కార్యాలయాలు ఏర్పాటు చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు అర్వపల్లి నర్సింహ, సూరబోయిన శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.


[illegible] బాధ్యతలు

## రైతు సంక్షేమానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, జూన్ 24 : రైతు సంక్షేమానికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో జరుగుతుందన్నారు. హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయలక్ష్మి

నేరేడుచర్ల, జూన్ 24 : పట్టణ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ రావు సోమవారం సాయంత్రం ప్రకటించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాలకవీడు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్‌గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన తాళ్ల సురేశ్‌రెడ్డి, సభ్యులుగా కొడాలి పట్టయ్య, ఎల్లంచెర్వు బాల్ రెడ్డి, షేక్. బాలసైదా, నల్లమల్ల రాకేశ్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, అందె రామకృష్ణ, పడిగపాటి సైదిరెడ్డి, బాండావత్ శ్రీను, దండ సంజీవరెడ్డి, పోలిశెట్టి వినయ్‌కుమార్, గుమ్మడెల్లి సోమయ్యను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.


విజయలక్ష్మి


సురేశ్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

I Syed Karamathulla, S/o. Syed Hidayathulla, R/o.H.No.5-8-194/1, Rahmath Nagar street, Nalgonda Town, Nalgonda Dist. I have changed my name and Father Name as SYED KARAMATHULLAH, S/o.SYED HIDAYATHULLAH (New name).

**PLOTS FOR SALE**

AP రాజధాని అమరావతిలో CRDA అప్రూవ్డ్ వెంచర్స్ కలవు. ORR 1/2KM కంచికచర్లకి 8KM గజం కేవలం 8499/-, పూలింగ్ ఏరియాకి ఆనుకొని గజం 25999/-, Cell:9100178179, 9849561472.

NLG-323529

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | [illegible] |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | [illegible] |


ప్రభుత్వ పాఠశాల ప్రహరీ వెంట ప్రమాదకరంగా విద్యుత్ తీగలు


ప్రహరీ వెంట విద్యుత్ తీగల కింద నిలిపిన సైకిళ్లు

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

కోదాడ రూరల్, జూన్ 24 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల జడ్పీహెచ్ఎస్ ప్రహరీకి ఆనుకొని ఉన్న దుకాణాలకు చెందిన విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తమ సైకిళ్లను ప్రహరీ పక్కనే ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్ల కింద పార్కింగ్ చేస్తుంటారు. విద్యార్థులు చేయి లేపితే వైర్లు తగిలే విధంగా ఉన్నాయి. అసలే వర్షాకాలం.. వైర్లు తెగి సైకిళ్ల మీద పడితే ప్రమాదం జరుగవచ్చునని, అధికారులు చొరవ చూపి విద్యుత్ వైర్లను తొలగించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

### రేపటి నుంచి చెస్ పోటీలు

హుజూర్‌నగర్, జూన్ 24 : ఈనెల 26 నుంచి కోదాడలోని పబ్లిక్ ఆడిటోరియంలో మేకల అభినవ్ స్మారక బాల, బాలికల చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్దిరెడ్డి గణేశ్, పారుపల్లి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు చెస్‌బోర్డ్, కాయిన్స్‌తో వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912781347, 9502921201 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

### ఆలయ భూమి కౌలుకు వేలం

కోదాడ రూరల్, జూన్ 24 : పట్టణ పరిధిలోని తమ్మర సీతారామచంద్ర స్వామి ఆలయానికి సంబంధించిన 15 ఎకరాల భూమిని కౌలు చేయడానికి సోమవారం దేవాలయ ఆవరణలో చైర్మన్, ఈఓ, గ్రామ పెద్దల సమక్షంలో వేలం నిర్వహించారు. ఈ భూమిని 6.48లక్షలకు ఐదుగురు రైతులు దక్కించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ బత్తినేని వేణు, ఈఓ చలపతి, రమేశ్, కలగాల శ్రీధర్, బొల్లు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.


వేలంలో పాల్గొన్న రైతులు

### సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్

నడిగూడెం, జూన్ 24 : సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన రైతు ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిరిపురం రైతు వేదికలో సోమవారం నాబార్డు ఆర్థిక సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు సాధించవచ్చన్నారు. సేంద్రియ రైతు వెంకటేశ్వర్లు, శిక్షణ ఆర్డినేటర్ గోపి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

- ఉద్యానవన అధికారి స్రవంతి


ఆయిల్ పామ్ పంటను పరిశీలిస్తున్న అధికారి స్రవంతి

తుంగతుర్తి, జూన్ 24 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఉద్యానశాఖ అధికారి స్రవంతి అన్నారు. మండల పరిధిలో ఓ రైతు సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటను సోమవారం ఆమె సందర్శించి మాట్లాడారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. ఆయిల్‌పామ్ తోట నాటిన నాలుగో సంవత్సరం నుంచే దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. ఈ సాగు చేసే వారికి ప్రభుత్వం డ్రిప్, ఎరువులకు, అంతర పంటలకు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరి రైతులకు 80శాతం సబ్సిడీ ఉందని పేర్కొన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగేండ్లు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయిల్‌పామ్ తోట సాగు చేయాలనే ఆసక్తిగల రైతులు ఉద్యానశాఖకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ డీజీఎం యాదగిరి, జిల్లా మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రైతులు రామ్మూర్తి ఉన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ


లింగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జూన్ 24 : మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఈదుల లింగయ్య, ఈదుల యాదమ్మ కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుంటకండ్ల రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు యాదగిరి, నర్సింహారావు తదితరులున్నారు.

## వైభవంగా నృసింహుడి కల్యాణం

మఠంపల్లి, జూన్ 24 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నృసింహుడి నిత్యకల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


మఠంపల్లి : నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

### గంగమ్మ ఆలయ వార్షికోత్సవం

నడిగూడెం, జూన్ 24 : మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని సోమవారం యాదవులు ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జూన్ 24 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్వయంభువుడికి పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ , ధనుంజయ శర్మ స్వామివారిని పూలతో అలంకరించారు. దాతల ఆర్థిక సాయంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


మేళ్లచెర్వు : ప్రత్యేకాలంకరణలో శంభు లింగేశ్వరస్వామి